# సీఎం సభను విజయవంతం చేయండి

మధిర, నవంబర్20: మధిరలో నేడు జరగనున్న సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఎంపీ నామా నాగేశ్వరరావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. ఆత్కూరు క్రాస్‌రోడ్డు సమీపంలో సీఎం ఆశీర్వాద సభ ప్రాంగణంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని మున్సిపాలిటీతో పాటు, 5 మండలాల్లోని కార్యకర్తలు, నాయకులు ప్రజలను అధికసంఖ్యలో తరలించాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 70 వేల మందిని తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మధిరలో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధిస్తారని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాబోతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజలను మోసం చేసేలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రజలంతా మరోసారి సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు కోసం పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ వైపు వస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులు దొండపాటి వెంకటేశ్వరరావు, మొండితోక జయాకర్, శీలం వెంకటరెడ్డి, రావూరి శ్రీనివాసరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, కృష్ణచైతన్య, తన్నీరు రవికుమార్, హరీశ్, యన్నంశెట్టి అప్పారావు, ఇక్బాల్, సత్యనారాయణరెడ్డి, చిత్తారు హరి, కరివేద సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ నామా, పక్కన లింగాల, కొండబాల

## బాధిత కుటుంబానికి కమల్‌రాజు పరామర్శ

ఎర్రుపాలెం, నవంబర్ 20: చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన దిబ్బయ్య మృతిచెందారు. బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు దిబ్బయ్య భౌతికకాయాన్ని ఆదివారం రాత్రి సందర్శించి నివాలి అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో నాయకులు చావా రామకృష్ణ, దేవరకొండ శిరీష, శీలం కవిత, పంబి సాంబశివరావు, మొగిలి అప్పారావు, రామకోటయ్య, యన్నం శ్రీనివాసరెడ్డి, దేవరకొండ చిరంజీవి, బొగ్గుల కృష్ణారెడ్డి, తుపాకుల నాగేశ్వరరావు, యరమల పుల్లారెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డ, పత్తిపాటి వెంకటేశ్వర్లు, పల్లెకంటి సుబ్బయ్య, వడ్లకుంట ఇశ్రాయేలు, నాగకృష్ణారెడ్డి, శీలం మురళీకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, పారదాసు, బుర్రె అక్కలు, సురేశ్, రామకృష్ణ, బొగ్గుల జనార్దన్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, వేమిరెడ్డి సాంబశివారెడ్డి, సతీశ్, వడ్లకుంట గోపయ్య, వెంకటేశ్వరరావు, భూషణం తదితరులు ఉన్నారు.



మృతుడి కుటుంబసభ్యులను ఓదార్చుతున్న లింగాల

## ఆశీర్వాదసభకు సిద్ధమైన మధిర

### హెలిప్యాడ్‌ను పరిశీలించిన సీపీ , ఏర్పాట్లను పర్యవేక్షించిన లింగాల



సీఎం కేసీఆర్ సభా వేదిక ఏర్పాట్లు పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మధిర, నవంబర్20: సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభ కోసం మధిరలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు జరగబోయే సభకు సీఎం కేసీఆర్ హాజరవుతారు. ఈ సభకు ఎంపీ నామా నా గేశ్వరరావు, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్‌రావు, అభ్యర్థి లింగాల కమల్‌రాజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. వీఏపీలకు, మహిళలకు, పురుషులతో పాటు, మీడియా వారికి వేర్వేరుగా గ్యాలరీలను ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణానికి 500 మీటర్ల పరిధిలో సీఎం హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణం చుట్టూ పార్టీ జెండాలను, సీఎం కేసీఆర్ చిత్రపటాలు ఉన్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేకంగా వలంటీర్లను ఏర్పాటు చేశారు. ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రత్యేకంగా సీపీ విషు ఎస్ వారియర్ హెలికాప్టర్ ప్రాంగణాన్ని సోమవారం పరిశీలించి పోలీసులకు సలహాలు ఇచ్చి బందోబస్తు పర్యవేక్షించారు. తొలుత బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు సభా స్థల ఏర్పాట్లు పరిశీలించి కార్యకర్తలకు ఏర్పాట్లపై సూచనలు ఇచ్చారు. సభా అనంతరం 5 మండలాల నుంచి వచ్చిన ప్రజలు ప్రశాంతంగా నాయకులు వారి గ్రామాలకు తరలించాలని సూచించారు.

## సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించాలని పూజలు

చింతకాని, నవంబర్ 20 : ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన మాలధారులు జరగనున్న ఎన్నికల్లో గెలిచి కేసీఆర్ మూడోసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలంటూ అయ్యప్పస్వామి వారి సన్నిధానంలో ఇరుముడితో సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. మధిర నియోజకవర్గంలో లింగాల కమల్‌రాజ్ గెలవాలంటూ అయ్యప్ప మాల ధరించామని, స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో గుర్రం రమేశ్, తుడుం కృష్ణ, పెంట్యాల నర్సింహారావు, చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప సన్నిధానంలో భక్తుల పూజలు

## బోనకల్లు చెక్‌పోస్టులో ముమ్మర తనిఖీలు

బోనకల్లు, నవంబర్ 20: బోనకల్లు చెక్‌పోస్టు వద్ద పోలీసులు సోమవారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఆంధ్రా వైపు నుంచి తెలంగాణకు వస్తున్న ద్విచక్ర వాహనంలో రూ.79,290, మహీంద్ర వెహికల్‌లో రూ.75,800 నగదును తనిఖీ చేసి పట్టుకున్నారు. నగదుకు సంబంధించిన ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసు, ఎక్సైజ్ అధికారులు ఉన్నారు.



వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి





మధిర రూరల్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమలరాజు, బోనకల్లు : ముష్టికుంట్లలో ప్రచారం నిర్వహిస్తున్న కొండబాల

### బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు

మధిరరూరల్, నవంబర్ 20: మాటూరు గ్రామంలో సోమవారం సాయంత్రం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేడిశెట్టి లీలావతి, అడపాల వెంకటేశ్వరరావు, దొండపాటి వెంకటేశ్వరరావు, గుర్రం రామారావు, రావూరి శ్రీనివాసరావు, చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, పల్లపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటి ప్రచారం

బోనకల్లు, నవంబర్ 20: మధిర బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్‌రాజును అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం ముష్టికుంట్ల గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని కమల్‌రాజు తనయుడు అభ్యుదయ్‌తో కలిసి సోమవారం నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. మహిళలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల పథకాలను అమలుపరిచిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో పాటు, కేసీఆర్ కిట్ వంటి పథకాలను అమలు చేసిందన్నారు. ప్రజల వెన్నంటే ఉంటూ సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకుడిని గెలిపిస్తే ప్రజలకు ఎంతో కలుగుతుందన్నారు. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, నాయకులు దొప్పా కృష్ణ, నాగేశ్వరరావు, రఫీ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

చింతకాని, నవంబర్ 20 : బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అన్ని అంశాలను మండల వ్యాప్తంగా ఆయా గ్రామశాఖల ఆధ్వర్యంలో పల్లెల్లోని ఓటర్లకు సోమవారం వివరించారు. రామకృష్ణాపురం, బస్వాపురం, నరసింహపురం, నాగిలిగొండ, నాగులవంచ, తిర్లాపురం, జగన్నాథపురం, పందిళ్లపల్లి, కొదుమూరు తదితర గ్రామాల్లో నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. అనంతసాగర్ గ్రామంలో పలు పార్టీలకు చెందిన 8 కుటుంబాల వారు బీఆర్ఎస్ మండల నాయకుడు నూతలపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచారాల్లో బీఆర్ఎస్ మండల, గ్రామ శాఖ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





బోనకల్లు : మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న లింగాల అభ్యుదయ్, చింతకాని : పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న వెంకటేశ్వర్లు

## ఓటు వినియోగంపై పాఠశాలల్లో ప్రదర్శనలు

చింతకాని, నవంబర్ 20 : మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం సోమవారం ఏర్పాటు చేశారు. జాతీయ ఎన్నికల కమిషన్, కలెక్టర్ ఆదేశాల మేరకు నాగులవంచ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓటు ఆకారంలో కూర్చుని ఓటు హక్కు వినియోగంపై గ్రామస్తులకు అవగాహన పరచారు. అనంతరం ఉపాధ్యాయులు, అధికారులు విద్యార్థులతో కలసి ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమాల్లో కాంప్లెక్స్ హెచ్ఎంలు భాగవతుల వెంకటేశ్వరశర్మ, కనపర్తి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

చింతకాని, నవంబర్ 20 : రేపల్లెవాడ, రామకృష్ణాపురం, అనంతసాగర్, ప్రొద్దుటూరు, పాతర్లపాడు తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సెక్టోరియల్ అధికారులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు పోలింగ్ కేంద్రాల్లో ప్రాథమిక సౌకర్యాలు, మౌళిక వసతులు, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో శ్రీనివాసరావు, కార్యదర్శులు డేగల సురేశ్, కమల ప్రణీత, వల్లంకొండ మురళి, కోటీశ్వరి, పల్లపు రవీందర్, బీఎల్‌వోలు, సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు